క్లుప్తంగా

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక



గోపాల్‌పేట: గద్వాలలో ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు జరిగే అండర్–14 ఫుట్‌బాల్ పోటీల్లో ఆడేందుకు గోపాల్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని పీడీ సురేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రశాంత్, ఓంకార్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా తరపున ఆడతారని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమాకాంత్, ఉపాధ్యాయులు అభినందించారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం



పాన్‌గల్: మద్దతు ధర కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఐకేపీ సీసీ ధనలక్ష్మి, స్వామి అన్నారు. బుధవారం మండలంలోని శాగాపూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్వింటాల్‌కు రూ.2,203 చెల్లిస్తారన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారస్తులకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని సూచించారు.

క్రీడాకారులకు బహుమతుల ప్రదానం



వీపనగండ్ల: దీపావళి పండుగ, గంగమ్మ జాతరను పురస్కరించుకుని మండల కేంద్రంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు గ్రామంలోని ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు బహుమతులు అందజేశారు. వీపీఎల్–3 క్రికెట్ టోర్నమెంట్‌లో మొదటి బహుమతిగా రూ.15వేల నగదును మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్ అందజేయగా, రెండో బహుమతి రూ.10వేల నగదును పెద్దమారు సర్పంచ్ గోవిందు శ్రీధర్‌రెడ్డి ప్రకటించగా క్రీడాకారులకు పలువురు ప్రజాప్రతినిధులు మెమొంటోతో పాటు నగదును అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ నర్సింహారెడ్డి, ఎత్తం కృష్ణయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిబాబ, ఎత్తం బాలస్వామి, మోహన్‌గౌడ్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



మక్తల్: నియోజకవర్గ ప్రజల కోసం సేవ చేస్తానని, అవకాశమివ్వాలని కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం పట్టణంలో బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకిష్టారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమం గడ్డంపల్లి హన్మంతు, చంద్రకాంత్‌గౌడ్, ఆంజనేయయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని టీపీసీసీ కల్లుగీత కార్మిక సెల్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజ్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన కాంగ్రెస్ బూత్ కమిటీ సభ్యులతో బుధవారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయూబ్‌ఖాన్, తిరుమలేష్, అరుణ్‌కుమార్, మహేందర్‌రెడ్డి, మహాంకాళి విష్ణు పాల్గొన్నారు.

ఆత్మకూర్: కేసీఆర్ పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారని, ఆయనను ఫాంహౌజ్‌కు సాగనంపేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధర్‌గౌడ్, తులసీరాజ్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలో వాకిటి శ్రీహరికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పరమేష్, శ్రీను, రహ్మతుల్లా, విజయలక్ష్మి, గంగాధర్, వెంకటన్న ఉన్నారు.



ఘనంగా బొడ్రాయి ఉత్సవాలు



హారతులు ఇస్తున్న మహిళలు



హోమంలో పాల్గొన్న భక్తులు

అమరచింత: పట్టణంలో జరుగుతున్న బొడ్రాయి ప్రతిష్ఠాపన పూజల్లో భాగంగా బుధవారం బొడ్రాళ్లను గ్రామోత్సవం పేరిట పట్టణంలోని పురవీధుల గుండా భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. తెల్లవారుజామున హోమం చేసిన తర్వాత బొడ్రాళ్లకు ధాన్యదివాసం నిర్వహించారు. పట్టణంలోని మహిళలు తమ తమ ఇళ్ల నుంచి బియ్యం తీసుకొచ్చి బొడ్రాళ్లపై వేసి పూజలు చేశారు. సాయంత్రం బొడ్రాళ్లను పట్టణ పురవీధుల గుండా మేళతాళాలతో ఊరేగించారు. మంగళహారతులతో మహిళలు ఉత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. బొడ్డెమ్మలతో పాటు కోలాటం వేస్తూ ఊరేగింపు చేశారు. గురువారం బొడ్రాళ్ల ప్రతిష్ఠ పూజల అనంతరం ఆడపడుచులు వడిబియ్యం వేసుకోవాలని వేదపండితులు తెలిపారు. కార్యక్రమంలో వేదపండితులు భువనచంద్ర చార్యులు, సాకేతా రామాచార్యులు, ప్రసాద్‌శర్మతో పాటు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి



పాన్‌గల్‌లో పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

పాన్‌గల్: కొల్లాపూర్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే, కొల్లాపూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం పాన్‌గల్ మాజీ ఎంపీటీసీ రాంచందర్‌యాదవ్, శాగాపూర్, బుసిరెడ్డిపల్లి, మల్లాయిపల్లితండాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలో అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను గడప, గడపకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, వెంకటయ్యానాయుడు, విండో వైస్ చైర్మన్ కుర్వబాలయ్య, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు సుబ్బయ్యాయాదవ్, హలీమ్‌పాష, జ్యోతినందన్‌రెడ్డి, దశరథనాయుడు, తిరుపతియాదవ్, బలవర్ధన్‌రెడ్డి, మల్లేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్: బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం కొల్లాపూర్‌లో ఎంపీ రాములు ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 4, 5 వార్డుల్లో ఆయన పర్యటించారు. చెన్నకేశవ స్వామి ఆలయంలో పూజలు చేశారు. ఆయన వెంట కౌన్సిలర్ పసుపుల కృష్ణ ఉన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన తిరుపతమ్మ గౌడ్

కొల్లాపూర్ కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడ్డ కాటగాని తిరుపతమ్మగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణయ్యగౌడ్ మంగళవారం రాత్రి మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో మహబూబ్‌నగర్‌లో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు.



తిరుపతమ్మకు కండువా కప్పుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

చిన్నంబావి: ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా బీరం హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి విజయమ్మ అన్నారు. ఆమె మండలంలోని పెద్దమారూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రంగినేని అభిలాష్‌రావు, ఎంపీపీ సోమేశ్వరమ్మ, జెడ్పీటీసీ వెంకట్రామణమ్మ, సర్పంచ్ గోవిందు శ్రీధర్‌రెడ్డి, ఉపసర్పంచ్ బీశన్న, చిన్నారెడ్డి, పల్లె మద్దిలెట్టి, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి హర్షవర్ధన్‌రెడ్డి గెలుపు కోసం మండల యువ నాయకుడు బుజ్జుల పరమేష్ ఆధ్వర్యంలో సాతాపూర్‌లో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటువేసి హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించాలని వారు కోరారు.

డా.బాలకిష్టయ్య సేవలు చిరస్మరణీయం

వనపర్తి టౌన్: సైకిల్‌పై వనపర్తిలో ప్రజలకు వైద్య సేవలు అందించి, ఎందరో డాక్టర్లకు ఆదర్శంగా నిలిచిన డాక్టర్ బాలకృష్ణయ్య సేవలు మరువలేనివని ఆయన కుమారుడు డాక్టర్ భూపేష్‌కుమార్ అన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని బాలకృష్ణయ్య మెమోరియల్ ట్రస్ట్ భవనంలో ఆయన 99వ జయంతిని పురస్కరించుకొని ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు గంధం నాగరాజు అధ్యక్షతన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డా.భూపేష్‌కుమార్ మాట్లాడుతూ డా.బాలకృష్ణయ్య సేవలను గుర్తుచేశారు. అదేవిధంగా స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో డా. బాలకృష్ణయ్య 99వ, బిర్సా ముండా 148వ జయంతిని పురస్కరించుకొని టీజేఏసీ ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు రాజారామ్‌ప్రకాశ్ మాట్లాడుతూ.. నిరుపేద ప్రజలకు వైద్య సేవలు అందించినందుకు ఆయనకు రాష్ట్ర వ్యాప్తంగా వాకింగ్, ప్రజల డాక్టర్‌గా గుర్తింపు వచ్చిందని కొనియాడారు. ఆదివాసీల హక్కులకు పోరాట దారి చూపిన తొలి పోరాట వీరుడు బిర్సాముండా అని అన్నారు. కార్యక్రమాల్లో బాలకృష్ణ కుటుంబ సభ్యులు, నాయకులు కృష్ణయ్య, సంజయ్ ఠాగూర్, మదన్‌సింగ్, సర్దార్ ఖాన్, గణపురం పట్టాభి, గంధం శాంతన్న, సుధాకర్ చారి, శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ గంధం బాలపీరు, గిరిరాజాచారి, పరమేశ్వరాచారి, బాలేమియా, ఆంజనేయులు పాల్గొన్నారు.



డా.బాలకృష్ణయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో నిత్యాన్నదానం



కొత్తకోటలో అయ్యప్ప స్వాములకు అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

కొత్తకోట: అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతి ఏడాది కార్తీకమాసంలో అయ్యప్ప దీక్షాపరులకు ఏర్పాటు చేసే అన్నదాన కార్యక్రమం బుధవారం పట్టణంలోని భూతనాథ అయ్యప్ప అన్నదాన క్షేత్రంలో అయ్యప్ప సేవాసమితి వ్యవస్థాపకుడు గోపాలకృష్ణ గురుస్వామి పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమం ఈ నెల 15 నుంచి జనవరి 14వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని అయ్యప్ప దీక్షాపరులతో పాటు ఉత్తర తెలంగాణ ప్రాంతం నుంచి శబరిమల యాత్రగా వెళ్లే పాదయాత్ర స్వాములకు, వాహనములలో వెళ్లే యాత్రికులకు తిరుగు ప్రయాణంలో స్వస్థలాలకు వెళ్లే అయ్యప్ప భక్తులకు అన్నదానం చేస్తామని, ప్రతి రోజు దాదాపు 300 నుంచి 500 మంది అయ్యప్పలకు అన్నదానం ఏర్పాటు చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

పదేళ్లుగా..

అయ్యప్ప సేవాసమితి అధ్యక్షుడు శ్రీ ధూపం నాగరాజు మాట్లాడుతూ పదేళ్లుగా అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్నామని, ఎనిమిదేళ్ల పట్టణంలోని మార్కండేయ ఆలయంలో ఏర్పాటు చేసినా.. యాత్రికుల సౌకర్యార్థం జాతీయ రాహదారికి అనుకుని ఉన్న స్థలంలో ఆలయం ఏర్పాటు చేయాలని సంకల్పించి అక్కడే అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవాసమితి ప్రధాన అర్చకులు నాటరాజ్, బలిజ లింగేశ్వర్, విశ్వనాథం గంగాధర్, గుంత మణిదీప్, గుంత కళ్యాణ్, వేముల సుధాకర్‌రెడ్డి, భాస్కరెడ్డి, రవికుమార్‌రెడ్డి, కవీందర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, వారణాసి సతీష్ కుమార్, భీమ చంద్రకాంత్, భీమ కిషోర్, జేసీబీ భాస్కర్, మోహన్‌రెడ్డి, పురేందర్, మహేశ్వర్రెడ్డి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల బలోపేతానికి సహకరించాలి

చిన్నచింతకుంట: మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అప్రవా ఎనర్జీ బాలవికాస్ వరంగల్ స్వచ్ఛంద సంస్థ వారి సహకారంతో రూ. 11 లక్షల వ్యయంతో డైనింగ్ హాల్ నిర్మాణానికి బుధవారం ఎంఈఓ లక్ష్మణ్ సింగ్ భూమిపూజ చేశారు. పాఠశాలల బలోపేతానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. సంస్థ ప్రతినిధులు ప్రాన్సిస్‌రెడ్డి, మురళి, కిరణ్, పాఠశాల ఎస్‌ఓ హేమలత తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎంఈఓ లక్ష్మణ్‌సింగ్

ముమ్మరంగా ప్రచారం

పాన్‌గల్: కొల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఏఐసీసీ ఓబీసీ జాతీయ కోఆర్డినేటర్ డా.కేతూరి వెంకటేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాముయాదవ్, దావాజిపల్లి సర్పంచ్ వెంకటయ్యయాదవ్, రేమద్దుల సర్పంచ్ మంజులతో పాటు శాగాపూర్, దావాత్‌ఖాన్‌పల్లి, బండపల్లి, గోప్లాపూర్, పాన్‌గల్, బుసిరెడ్డిపల్లి, బండపల్లి, మంగళ్లపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ పా ర్టీలో చేరారు.

వీపనగండ్ల: మారుమూల గ్రామాలకు మౌలిక వసతులు సమకూరాలంటే జూపల్లి కృష్ణారావుకు ఓటు వేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీరయ్య యాదవ్, ఎంపీటీసీ ఇంద్రకంటి వెంకటేష్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్‌లో చేరికలు

కొత్తకోట: మున్సిపాలిటీలోని బీఆర్‌ఎస్‌కు చెందిన కో ఆప్షన్ సభ్యుడు జేఎం మిషెక్‌తో పాటు పలువురు కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరుతున్న వారికి దేవరకద్ర నియోజవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జి.మధుసూదన్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రావుల జితేంద్రనాథ్‌రెడ్డి, ప్రశాంత్, బోయేజ్, కృష్ణారెడ్డి, మేస్త్రీ శ్రీనివాసులు ఉన్నారు.

బీజేపీతోనే సంక్షేమం

పెబ్బేరు రూరల్: బీజేపీతోనే అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతాయని బీజేపీ మండల ఇన్‌చార్జి రామన్నగారి వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన శ్రీరంగాపురం మండల కేంద్రంలో మండల బీజేపీ అధ్యక్షుడు వెంకటస్వామి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. బీజేపీ అభ్యర్థి అనుజ్ఞారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నారాయణ, రాముడు, జానీ, విష్ణు, కిరణ్, నరేష్, ఎల్లస్వామి పాల్గొన్నారు.

కరెంట్ మూడు గంటలే!

ఆత్మకూర్: కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ఓటు వేస్తే మూడుగంటలే కరెంటు వస్తుందని, ఇదివరకే సీఎం కేసీఆర్ 24 గంటలపాటు కరెంటు ఇస్తున్నారని బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గాయత్రి, విజయభాస్కర్‌రెడ్డి, బంగారు శ్రీను, శ్రీధర్‌గౌడ్, శివరంజని, కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

భూతగాదాలో ఇద్దరిపై కేసు

అమరచింత: భూతగాదాలో ఘర్షణకు పాల్పడిన ఇద్దరిపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ జగన్మోహన్ తెలిపారు. పాంరెడ్డిపల్లికి చెందిన దేవర్ల బుచ్చన్న, దేవర్ల సురేష్ కుటుంబ సభ్యులు భూమి తగాదా విషయంలో గొడవకు పాల్పడ్డారు. ఘటనలో ఇద్దరికి గాయాలు కావడంతో ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈవ్యవహారంపై దర్యాప్తు చేసి ఇద్దరిపై కేసు నమోదు చేశామన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

పెద్దకొత్తపల్లి: ముష్టిపల్లి గ్రామానికి చెందిన నారాయణమ్మ కుమారుడు బైక్ ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు జగదీశ్వర్‌రావు బుధవారం బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగమ్మకురుమయ్య, ఉపసర్పంచ్ శ్యామలమ్మ, ఎంపీటీసీ ఖాజా, కోఆప్షన్ సభ్యులు రజాక్ పాల్గొన్నారు.

'అవకాశమిస్తే పాలేరులా పనిచేస్తా'



గోపాల్‌పేట: వనపర్తి నియోజకవర్గంలో ఇప్పటికే చాలా వరకు భూములు ఆక్రమణకు గురయ్యాయని, అక్రమాలకు పాల్పడిన వారిని తరిమికొట్టి తనకు ఎమ్మెల్యేగా అవకాశం కలిస్తే పెద్ద పాలేరుగా కాపలా కాస్తానని వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఉమ్మడి గోపాల్‌పేట మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా రేవల్లిలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలవగానే ప్రజల సేవకుడిగా ఉంటానన్నారు. గోపాల్‌పేటలో తెలంగాణ తల్లి చౌరస్తా నుంచి బస్టాండు వరకు పాదయాత్ర చేశారు. గోపాల్‌పేటలో చెన్నకేశవ స్వామి గుడిలో పూజ చేసి రావిచెట్టు వద్ద ప్రజలతో మాట్లాడారు. అనంతరం గోపాల్‌పేటకు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త శేఖర్, హనుమాండ్ల గడ్డ కాలనీకి చెందిన రెండు వందల మంది మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలో బుధవారం మేఘారెడ్డి మండల నాయకులతో సమావేశమయ్యారు. మండలంలోని కమాలోద్దీన్‌పూర్, ఖిల్లాఘనపురం, మామిడిమాడ, వసురాంతండాకు చెందిన సుమారు 200 మంది వివిధ పార్టీలకు చెందిన వారు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మాజీఎంపీపీ వెంకటయ్య, రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

4.5 కోట్ల ప్రజల భవిష్యత్‌కు ఎన్నికలు



పామిరెడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

కొత్తకోట రూరల్: ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు రాష్ట్రంలోని నాలుగున్నర కోట్ల ప్రజల బతుకులను మార్చే ఎన్నికలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. బుధవారం పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లి, జంగమాయపల్లి, బలిజపల్లి, వెల్టూర్, చీకురుచెట్టుతండా, ముందరితండా, చిలకటోనిపల్లి, వీరాయిపల్లి, గట్లఖానాపూర్, చిన్నమునగల్‌చేడ్, బలీదుపల్లి, పెద్దమునగల్‌చేడ్, కన్మనూర్ గ్రామాల్లో మంత్రి నిరంజన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం బలిదానాలు చేసుకోవాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని, తెలంగాణను ఇవ్వకుండా ఎందుకు నిర్లక్ష్యం చేశారని మంత్రి నిరంజన్‌రెడ్డి కాంగ్రెస్‌ను ప్రశ్నించారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు సతీష్, జయంతి, సత్యం, కోట్ల వెంకటేష్, ఉప సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పెబ్బేరు రూరల్: పనిచేసే నాయకుడి, బీఆర్‌ఎస్ ప్రభుత్వం వెంటే ప్రజలంతా ఎప్పటికి ఉంటారని అందుకు నిత్యం పార్టీలో చేరికలు నిదర్శనం అని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి మండలంలోని రాజపేట, కాపితండా గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, నాగిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, రాజమహేంద్రరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రాములు, ఏసురెడ్డి పాల్గొన్నారు.



కీర్యతండాలో.. కలసికట్టుగా పనిచేయాలి

గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులందరూ కలిసికట్టుగా పని చేసి మంత్రి నిరంజన్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని ఆయన సతీమణి సింగిరెడ్డి వాసంతి, కూతురు తేజశ్రీ కోరారు. వనపర్తి మండలంలోని కీర్యతండా, గుంత తండా, మాన్యతండాలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

పెబ్బేరు రూరల్: వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం కష్టపడుతున్న వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం శ్రీరంగాపురం మండల కేంద్రంలోని శ్రీరంగనాయకస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బీఆర్‌ఎస్ ముఖ్య నాయకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రవంలో వెంకటస్వామి, సర్పంచ్ వినీలారాణి, ఎంపీపీ గాయత్రి, విండో అధ్యక్షుడు జగన్నాథంనాయుడు, వైస్‌ఎంపీపీ మహేశ్వర్‌రెడ్డి, కర్రె స్వామి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలు అందరికీ అందిస్తాం



దాసర్‌దొడ్డిపల్లిలో జలంధర్‌రెడ్డిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

మక్తల్: బీజేపీతోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయని ఆ పార్టీ అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి అన్నారు. తనని ఎమ్మెల్యే గెలిపించాలని మండలంలోని దాసర్‌దొడ్డి, ఖానాపూర్, మంతన్‌గోడ్, కర్ని గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. కర్ని గ్రామంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌కు చెందిన 50 మంది జలంధర్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఆయన సతీమణి పద్మజారెడ్డి మక్తల్ పట్టణంలో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో కొండయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ అఖిలారెడ్డి, కర్ని స్వామి, ఈసరి నాగప్ప, కౌన్సిలర్లు కౌసల్య, అర్చన, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, రంగప్ప, తిమ్మప్ప, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: మక్తల్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ మండల అధ్యక్షుడు నారాయణ అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపల్లి, వర్క్యూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో కనకరాజ్, అశోక్‌గౌడ్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

నర్వ: మక్తల్ నియోజకవర్గంలో బీజేపీ జెండాను ఎగురవేయాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి జలంధర్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో పార్టీలో చేరిన వారికి బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండలంలో బీజేపీ తరపున మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పెద్దింటి సంధ్య, ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి, అయ్యన్న, బొజ్జన్న, హన్మంతురెడ్డి, నరేందర్‌రెడ్డి, పరశురాంరెడ్డి, అయ్యలప్పయాదవ్, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.



అమీన్‌పూర్ ప్రచారం చేస్తున్న పద్మజారెడ్డి

కృష్ణా: మండలంలోని మురహర్‌దొడ్డి, ముడుమాల్, ఖాన్‌దొడ్డి గ్రామాల్లో బుధవారం బీజేపీ అభ్యర్థి జలంధర్‌రెడ్డిని గెలిపించాలని నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో సోమశేఖర్‌గౌడ్, మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, మజ్జిగ సురేష్, ఎంపీటీసీ వెంకటేష్, నల్లె నర్సప్ప, రాఘవేంద్ర పాల్గొన్నారు.

ఆత్మకూర్: మక్తల్ బీజేపీ అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అశ్విన్‌కుమార్, కౌన్సిలర్లు మహేశ్వరి, నాగలక్ష్మి పట్టణంతో గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో శివశంకర్, ఆనంద్, చిన్ననర్సింహ, విష్ణురెడ్డి, నాగేందర్ రెడ్డి, కొండపురం రాము తదితరులు ఉన్నారు.

పప్పు దినుసుల సాగు లాభదాయకం

మహబూబ్‌నగర్ రూరల్: పప్పు దినుసుల సాగు లాభదాయకంగా ఉంటుందని జాతీయ ఆహార భద్రత పథకం టెక్నికల్ అధికారి జి.రామకృష్ణగౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పోతన్‌పల్లిలో రైతు మొగిలయ్య సాగు చేసిన కంది పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పప్పు దినుసుల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

